The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ „ „ ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

1073597

హైదరాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNESDAY 7-12-32

ఒకవారము తరువాత ప్రాత ప్రతికకోరిన వెల కాలను పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ ఆంగీరస సం॥ మార్గశిర శు॥౧౦ బుధవారము ౪-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౯౯

అస్పృశ్యతా నివారణము

గురువయ్యూరు దేవాలయ ప్రవేశము

గాంధిగారి ౯ వ సందేశము

జనవరి సమీపించుచున్నది. గురువయ్యూరును గురించిన లేఖలు మిక్కుటములగుచున్నవి. ఈ లేఖలలో బుట్టుచున్న ప్రశ్నలకు ఒక్కొక్కదానికి ప్రత్యుత్తరము నిచ్చుటకన్న, వాని విషయమున నా యభిప్రాయమును ఒక ప్రకటన మూలమున నిచ్చుట సులువుగా నుండును. గురువయ్యూరు దేవాలయము లోనికి రాబోవు జనవరి ౨ వ తేది నాటికి వర్ణహిందువు లందరితో బాటు హరిజనులకు ప్రవేశ మొసగబడనిచో, నా ఉపవాసమా నాడు ప్రారంభమగును. అయినను ఆ చుట్టుప్రక్కలనుండి ఆ దేవాలయమునకు బోవు హిందువులకు హరిజనులకు దేవాలయ ప్రవేశము నొసగుట యిష్టము లేదని గాని, అందరు నిష్టపడినను రాబోవు జనవరి ౨ వ తేది లోపల హరిజనులకు దేవాలయ ప్రవేశము నొసగుట చట్టపు చిక్కుల వలన సాధ్యము కాదని గాని స్పష్టమైనను నేను నా ఉపవాసమును మరియొక సమయమునకు వాయిదా వేసెదను.

నాకు వచ్చు లేఖలలో అనేకములు హరిజనులకు దేవాలయ ప్రవేశము నొసగుటకు దేవాలయమునకు పోవువారు ఒప్పుకొనుచున్నారని నమ్మకముగా తెలుపుచున్నవి. ఒకరిద్దరు వీటికి వ్యతిరేకముగా, „అచటి ప్రజలందరి యొద్ద సరిగా ఓట్లను గ్రహించినచో చాలా ఎక్కువమంది హరిజనులను దేవాలయములలోనికి రానిచ్చుటకు ప్రతికూలురని తెలియగలదు” అని నొక్కి చెప్పుచున్నారు. వీరిద్దరు తమ యభిప్రాయమునకు ఆధారమును జూపకపోయిరి. ఇతర విలేఖరులు నాకు ప్రజాభిప్రాయమును తమకు దోచినటుల గైకొంటిమి యనియు, అది హరిజనులకు దేవాలయములోనికి రానిచ్చుటకనుకూలముగనే యున్నదనియు తెలుపుచున్నారు. సనాతనులుగా చెప్పుకొను పక్షమందు ఉభయపక్షములవారు నియమించిన మధ్యస్థుల సమక్షమున మరియొకసారి ప్రజాభిప్రాయమును గొనవచ్చును. ఇటులుండ గత శనివారము నాడు „టైమ్సుఆఫ్ ఇండియా” పత్రిక యొక్క విలేఖరి యడిగిన ప్రశ్నకు నేనిచ్చిన జవాబును మరల జెప్ప నక్కరలేదు. ఎటులైనను సంస్కరణ పక్షము వారు తమవాదమును అవ్యాహతమును జేసికొనుటయందే మాత్రమును అలక్ష్యము చేయరాదు.

అయినను నాకు దేవాలయమునకు పోవువారిలో అనేకుల యభిప్రాయము తమ కనుకూలముగనున్నను, దేవాలయము యొక్క తాళము జామొరినుగారి చేతిలో నున్నదేయని యనుచున్నారు. అది మాటవరుసమాత్రము వాస్తవమే. అయినను జామొరినుగారు దేవాలయమునకు యజమానుడు గారు, దేవాలయమునకు బోవు ప్రజలకు ప్రతినిధియగు ట్రస్టీ. కావున ప్రజలలో ఎక్కువమంది స్పష్టముగా తెలిపిన యభిప్రాయమును వారు తిరస్కరింపజాలరు. చట్టపు చిక్కులను దాటవలసిన విధి వారికిగలదు. వారు విధిని తప్పినచో, ప్రజాభిప్రాయము వారి స్పష్టమైన ధర్మమును చేయునటుల నిర్బంధింప గలిగినంత ప్రబలముగా లేదని యర్థము.

అట్లైనచో నా యుపవాసము ప్రజాభిప్రాయమును గట్టిపరచి ఫలవంతముగ జేయును. కావున దేవళపు తాళము నిజముగా ప్రజల చేతులలోనే యున్నది. చట్టముగాని, ధర్మముగాని మొక్కువ గలవారి కనుకూలించునేగాని సోమరులకు కాదు అను సామెత యొకటి న్యాయ శాస్త్రము నందున్నది. కావున కేరళదేశపు సంస్కర్తలు జామొరినుగారిపై తప్పు పట్టరాదు.

వారికి ఏమో యుద్దేశ్యమున్నదని యూహించుట మర్యాదగలవారికి లక్షణము గాదు; అది తప్పు. వారు హరిజనులను దేవాలయములలోనికి రానిచ్చుటకు నిరాకరించినచో ప్రజాభిప్రాయము వారికి నమ్మకమును కలిగింపలేదని మనము కొందుము, వారి నిరాకరణ వారిని దూషింపరాదని సూచించును. ప్రజలు తమకోరిక స్పష్టమైనదనియు తమ ప్రతినిధియగు జామొరినుగారు దానిని నిరాకరింపజాలరనియు ప్రజలు నమ్మవలెను.

గురువయ్యూరు విషయము యిప్పటికే యిండియా కంతటికి గూడ ప్రధానమైనది. ఇండియాలో నెల్లచోట్లను హిందువులు నా కనుకూలముగ గురువయ్యూరు దేవాలయము లోనికి హరిజనులను రానీయవలెనని తమ యభిప్రాయమై యున్నదని అందరికిని తెలియజేయవలెను. ఆ యభిప్రాయము ఒకరి నిర్బంధము వలన యేర్పడినదిగాక ప్రజల హృదయములనుండి స్వయముగా వెల్వడినదగుచో, దాని నైతికబలము నెవ్వరు అడ్డు రాజాలరు.

పూర్వాచార పరాయణులగు సనాతనవాదులు హరిజనుల ప్రతికూలురని వారిని నిందించుట తగదని నేనిదివరకే హెచ్చరించియుంటిని. శ్రీ ... గారికి పంపిన విజ్ఞాపనలో వారు తమకు హామీ యిష్టము లేదని వ్రాసియుండిరి. వారి యభిప్రాయమును వారు చెప్పుకొనుటకు వారికిని హక్కు గలదు. ఈ అస్పృశ్యతా నివారణ సమస్య చాల పవిత్రమైనది. సనాతనులును సంస్కర్తలును ఒకరినొకరు లేనిపోని యుద్దేశ్యములను కల్పించుకొనక పవిత్రమైన హృదయముతో పనిచేయవలెను. ఏ సంస్కారమైనను ముఖ్యముగా పవిత్రమగు సంస్కారము బలాత్కారముచే నెరవేర్పదగినది కాదు. ... నేను ప్రకటించిన యుపవాసము యొక్క ... నేను స్పష్టమైన మాటలలో పలుమారులు చెప్పియున్నాను.

అయినను సనాతనపక్షమునకు ఉదారపక్షమునకు నా కోరిక గుజరాతీలో యిట్లు వ్రాసినాను:—

„నా కోరిక నిర్బంధించు అభిప్రాయము లేదని నిప్పు చెప్పుటవసరము. అయినను నిర్ణయము కొందరిని తమని శ్చయమునకు వ్యతిరేకముగా నిర్బంధించక మానదు. మాలో కొందరికి మీ మతవిషయక అభిప్రాయములయందు గాని సాంఘిక సంస్కారములయందు గాని నమ్మకము లేదు. అయినను రాజకీయములయందు మీకు శక్తిమంతులుగ నుండవలెనని మా యిష్టము. మీరు ఉపవాసము నేనే ముందుకు నిలుపబడిన మానవమాత్రుల నమ్మకములవలెనే చూచి మీ దేవాలయ ప్రవేశమును నిర్ణయించవలెను. ఇది నిర్బంధము కాదా అని నాతో మర చెప్పుచున్నారు.”

నా జనాభిప్రాయ నమ్మకములు, ఇండియాలో నాకు ప్రసిద్ధమైన ... నేను వాదించజాలను. నాకు రాజకీయ ... దానిని నిల్పు

కొనుటకుగాని లేక [illegible] స్థానమును విల్చుకొనుట కుగాని నేను నమ్మిన దానిని విడనాడుటగాని [illegible] అనాగరికొనుటగాని నాకిష్టము లేదు. ఈ విషయము అసమ్మతిగా [illegible] జనించిన [illegible] కరించుటనుగాని [illegible] నన్ను డుగుట నన్నాత్మహత్య చేసికొనమ [illegible] నా రాజకీయ [illegible] తమకమ్మిక ములను [illegible] నూచించుటకు నేను చెను దీయుము

[illegible] సద్భావముతో చేయ బడినవి [illegible] దానితోయు [illegible] మెరుగుదు ము అప్పటి [illegible] ములు మతేను [illegible]

"[illegible] ఒక్కింక మీరిన [illegible] ఇంకొకసం [illegible] వెయ్యిమంది [illegible] తృప్తి పొందించవలెన ?" అని విలేఖరి యడుగుచున్నాడు

వారు [illegible] తృప్తి [illegible] మాత్రమే తృప్తి పొందింపవలెను. వారు తనధర్మమును [illegible] అందుకు వేలకొలది సనాతనులయొక్కయు, [illegible] యొక్కయు, నాయొక్కయు ప్రాణము [illegible] వారట్లుచేయుటకు [illegible] అప్పుడే వారు తనకొలప్రాణమొక్క [illegible] యొక్కయు [illegible] పాత్రులగుదురు

ఉపవాసము చేయువారి [illegible] భగవంతుడే [illegible] ఉపవసించువారు [illegible] పాలించుటకై ఉపవసిం తురు. సత్యాగ్రహ [illegible] భగవంతుడు వారి [illegible] [illegible] యుపవాస [illegible] జనించిన [illegible], దానియుద్దేశ్య [illegible] నెరవేరకున్న [illegible] బహుమా నము

[illegible] మీరు చెప్పటనే [illegible] చెప్పుము [illegible] ప్రజలముందర [illegible] ఇంక మేమేదినమ్మవలెను ?" అని విలేఖరి [illegible] మీరు [illegible] యితరులను గాను మీరు [illegible] తెలిసికొనుటకు [illegible] మీకు తెలియని [illegible] హేతువుగల [illegible] ప్రకారము చరింపుడు మీరు ప్రజలయొక్క భగవంతునితో [illegible] చేయుచున్నను, యింకొక దానితో [illegible] తుదకు భగవంతుడేయని తెలియును మనయిష్టా [illegible] యీప్రపంచమంతా భగవంతుడుదప్ప [illegible] మరి యు తాను అంతఃప్రేరణమ [illegible] వారికిని అంతః ప్రేరణము [illegible] ఇంత యేల? [illegible] శాంతమును అను అంతరాత్మ [illegible] మొదట ప్రయత్నము చేసి అనుభవించినగాని లభింపను ఇతరశక్తులను సంపాదించుటకు వలసిన ప్రయత్న [illegible] యింకను కావలసియుండును భగవత్ప్రేరణమునుబట్టి [illegible] మహాను వేలకొలది [illegible], అందులో [illegible] మాత్రమే [illegible] సందిగ్ధము [illegible] వారిని క్షమించి [illegible]" అని మా [illegible] నేను చెప్పగలను

సుజరాతు విలేఖరినుగురించి యీ [illegible] విరమించెదను నేనుప్రకటనను ఒకవిలేఖరి [illegible] ప్రశ్నతో ముగించెదను దీజాబు చాలపొడవుగనున్నది [illegible] చాల విస్తారమై యున్నది ఆయినను యీక్రింది సంక్షేపము [illegible] సరిగా తెలుపునని నేను నమ్మెదను. "ఇంతవరకు నేను మీరు సాంఘిక [illegible] తలచుచుంటిని ఇప్పుడాకస్మికముగా మీరు సాంఘిక వాదుల [illegible] మీరు స్వరాజ్యముకొరకుగాని భార తీయులందరియొక్క దైకమత్యముకొరకుగాని ఉపవాసము చేసినచో అప్పుడది సమర్థనీయముగునని నేను తెలిసికొనగలను హిందూమతముకొరకుమాత్రము చేయు యీ యుపవాసము నాకు నచ్చలేదు మీరు హిందువులని నేనెప్పుడు దలచలేదు. సంకుచితభావులను హిందువులని [illegible] యనుకొనలేదు. హరిజనులు దేవాలయములోనికి పోదలచినప్పుడు వాటిలో వారికి ప్రవేశము కల్పించిననేమి లాభము?

[illegible] నాకెంతయు సంతోషమైనది ఎవరికిగాని నేను [illegible] గోచ లేను హిందూమతముగురించిగాని హిందువులగురించిగాని చెప్పుకొనుటకు [illegible] నా [illegible] ము లేదు [illegible] సంకుచితములు [illegible] వలెను. అస్పృశ్యత హిందూమతమును సంకుచితము చేయుచున్నది [illegible] నేను దానితో పోరాడుచున్నాను ఈకళం కమును దీసివేయుటకు నాప్రాణ [illegible] నా యభిప్రాయము

నేను సాంఘిక [illegible] నా హిందూమతము [illegible] అది ముసల్మానుల [illegible] క్రీస్తు వులకు విరుద్ధము కాదు మరి యేమతమునకును విరుద్ధము కాదు ముసల్మానులమతమునకు, క్రీస్తువులమతమునకు [illegible] [illegible] అది [illegible] మతము [illegible] ఆ విశాలమగు నొకవృక్షము ఆ వృక్షశాఖలలో హిందూమత మొకటి. ఆ వృక్షముయొక్క మూలములను [illegible] వివిధశాఖ [illegible] భూతశక్తి [illegible] వివిధశాఖల [illegible] లబట్టియు [illegible] మాత్రమే నిర్ణయింపవలెను హిందూమతము [illegible] శాఖపై [illegible] నా కాధారమై

యున్నది [illegible] ఇతరశాఖలన్నియు [illegible] చేసినవాడ నేయగునను హిందూమతశాఖకు విషము [illegible] ఆవిషము వృక్షమూలములనకుపోయి యితరశాఖలనుకూడ వ్యాపింపకమాన దు [illegible] ఎండినచో [illegible] బలహీనమై ఎండి పోవును

విలేఖరియు ఆతనితో నేకీభవించువారును [illegible] వరకు నన్ను [illegible] భగవంతుడు నేను దల చిన హిందూమతముకొరకై ప్రాణత్యాగము చేయు అదృష్ట మును నాకు దయచేసినచో నేనన్ని మతముల దైకమత్యము కొరకును స్వరాజ్యము కొరకును ప్రాణముల త్యజించి నవాడ నగుదునని తెలిసికొనగలుగుదురు దేవాలయముల తలు పులు తెరచియున్నను హరిజనులు లోపలికి వెళ్లగోరుచున్నా రా? వెళ్లెదరా? అను ప్రశ్న యసంగతము నేనిదివరకే చెప్పి తిని. [illegible] అదియే నాజవాబు అస్పృశ్యతా నివారణమన్న హరిజనులకు మహోపకారము చేయుటకాదు, సవర్ణ హిందు వులు ఆత్మశుద్ధికై చేయవలసిన తపస్సు. హిందూ దేవళముల నుదెరచి అందులోనికి అస్పృశ్యులను పిలుచుట అటువంటి తపస్సులలో నొకటి

ఆంధ్రచారిత్రపరిశోధకమండలి

ఓరుగల్లు

నాగొండపర్తి ప్రయాణము

(విద్వాన్ కం॥ అప్పన్నశాస్త్రి)

ఇదియొక చారిత్రిక ప్రదేశము. అనుమకొండకు దక్షిణముగా నేను మైళ్లదూరమున నున్నది. ఇచట మల్యాలవంశస్థులైన చౌట చమూపతి, కాండ సేనాని మొదలగువారలు గణపతిదేవ చక్రవర్తి కాలమునందు కాకతీయులకు జయపరంపరలను గలుగజేసిన మహావీరులు నివసించుచు అనేక శివాలయములు కట్టించి శాసనములు చెక్కించిరి. కొండపర్తియందు అట్టివి రెండుశాసనములు గలవు. సెలవుదొరకుట తడవుగానే చారిత్రప్రదేశమును నెన్నడు వీక్షించెదనాయని యెదురుచూచుచుండు నేను ఈ సుప్రసిద్ధ పుణ్యస్థలమును వీక్షింప శిష్యుల వెంట బోయితిని.

ప్రప్రథమమున నీ చారిత్రకస్థలమును గూర్చి [illegible] గ్రంథులచరిత్ర రెండవభాగమున కాకతీయ [illegible] గూర్చి తెలిపెడి ప్రకరణములందు గొన్ని [illegible] పించియుండుట చదివితిని. అది ఇంతసమీప [illegible] నున్నదని తెలిసికొన్న తరువాత దానినిజూడకుండ నెట్లుండగలము?

కొండపర్తికి బోవుదారి అనుమకొండనుండి ఆస్పత్రిమీదుగా పోవు మట్టికోటక్రిందనుండియే కావున నుత్తరమధ్యప్రదేశమును గూర్చి వ్రాయుట ప్రస్తుతము కాజాలదని యనుకొనెదను. అనుమకొండ మట్టికోట క్రిందుగా దక్షిణముగా బోవుదారి వెంబడి కొంతదూరమేగినప్పటికి సాయంపేట అను పల్లె [illegible] గ్రామమునకు గుడిత్రొవగల గుట్టకును అనుమకొండ పద్మాక్షి దేవాలయముకు లగుట్టకును గలిపి యొకమట్టికోటయుండుటకు సాగిపోవును. సాయంపేట దాటినతరువాత కోట చెఱువుగా నవచ్చును. ఈ చెఱువు కొండపర్తి ప్రక్కనుండిపోయి వరంగల్ మట్టికోటకు గలియును. ఈ గొప్ప కోటనే గట్టుగా గలిగియుండుటంబట్టి దీనికా పేరువచ్చినది. తరువాత నీ మట్టికోట అనుమకొండకు నాలుగు మైళ్లదూరమునందుగల పడికెలిరా [illegible] గుడికి ఎడమభాగముగాపోయి రెండుగుట్టల మధ్యగా కొండపర్తి చెఱువునకు తూర్పుగా గలియును. [illegible] వేలవర్ధ వరంగల్ మట్టికోటతో కలియునప్పటికది యర్ధచంద్రాకారమున నిక్కిలి విశాలప్రదేశమును వరణగా గలిగి ఓరుగల్లు దుర్గ సంరక్షణకెంత శ్రద్ధవేసి యేర్పాటులు జేసియుండిరో స్పష్టముకాగలదు.

ఆ విషయ మట్లుండనిచ్చి కొండపర్తినిగూర్చి కొంత ప్రస్తావించెదను. ఆగ్రామమునిండ ననేక శివాలయములు శిథిలములైనవి కానవచ్చును కాని అనుమకొండలోని వెయ్యిస్తంభముల దేవాలయముల వంటి గొప్పశివాలయ మచ్చటశిథిలమై భూగర్భస్థమైయున్నది. దాని కళ్యాణమండపము పైన దేవాలయములకు వలెనే దక్షిణాభిముఖమై ఒద్దిరాజు రామరంగారావుగారి పూర్వులగృహావరణ మునకొకగడిగా నేర్పాటు చేయబడియున్నది. వారి గృహావరణకు నొకసరిహద్దుగోడగా నంపబడి యుండుటచేతనే పైన చెప్పబడిన శివాలయపు ఆవరణగోడ చెక్కు చెదరక కొంతభాగము మట్టిగోడలో సమసియున్నది. తూర్పువైపుగోడ నున్నాయున్నవి. కాని పడమటిచుట్టు గోడకాని ఉత్తర వైపుగోడలుకాని కానవచ్చుటలేదు. కాని ఒద్దిరాజువారి గడీలకును శిథిలమైన ఆగొప్ప శివాలయమునకును మధ్య గోపాలస్వామి దేవాలయ మొకటి ఇటీవల నిర్మింపబడినది (ఒద్దిరాజువంశ ముఖులచే గట్టబడినదని చెప్పుదురు) కలదు. ఆశివాలయమున కవతలివైపున బీదలైన శూద్రులగుడిసెలు దగ్గరదగ్గరగా కట్టబడి శివాలయపు టావరణనంతయును నునుగుపరచుచున్నది. ఆ గోపాలస్వామి దేవాలయము ముంగటనే ఒకశాసన మున్నభూమిలోనికింపగా నిలుచుంకునట్లు పాతిపెట్టబడి దికలదు, కాని ఆ ప్రదేశమంతయు లోకులు బహిర్భూమికిబోవుటవలన దుర్గంధ భూయిష్ఠమై అడుగిడరాని స్థితియందున్నను పనిమనుష్యులచే శాసనశిలయున్నట్టు ప్రదేశము బాగుచేయించికొని ఆశాసనప్రతిబింబము తీసికొనగలిగితిమి. ఆశివాలయపు గర్భగుడికిగల మూడువైపులనున్న గోడలు శిల్పచాతుర్యమును బాటునవిగానుండి మంచినగిషి పనితనముకలవిగానుండి వెయ్యిస్తంభాల దేవాలయము నన్నివిధముల పురికొల్పుచున్నట్లుగానున్నవి. దానిముంగట చెదరిపడియున్న స్తంభము లు సింహద్వారములు ధూళి దూసరితములై పాయికానదొడ్లుగా నుపయోగింపబడుచుండుటగన్న నారిమనంబులు శోకక్రోధపూరితములు గాకుండ నుండవనిన నతిశయోక్తి కాజాలదు. ప్రజలకువీని పైగల నిరాదరణబుద్ధి యెంతవరకు బోవలెనో నంతవరకు బోయినది. మంగళించువారలేరు మంగళించిన విను వారంతకుముందేలేరు! అర్ధశాఖవారి స్పష్టికినివి యున్నసంగతి తెలిసినవారు లేరు. ఈ దేవాలయ నిర్మాణమునుగూర్చి [illegible] క్య శిల్పశాస్త్రవేత్తలు వ్రాసినవ్రాతలను పఠనము చేసుకొనినతరువాత వ్రాయదగిన విషయము. కాని వీనిని జూచినప్పుడు చారిత్రపరిశోధకులకు గలుగు పరితాపము వెల్లడించుటతో తృప్తిబొందవలసిన విషయముకాదు.

పూర్వముగా శిథిలముగాకను, బహిర్భూమికి పోవుచుండు స్థలముగానుండి పిడకలచేత చుట్టకును నుపయోగింపబడుచు మనుష్యమాత్రునకు జొరరాని శివాలయము మఱొకటి ఒద్దిరాజువారి నాలుగుగడీలమధ్యమున నున్నది. దీనికొకప్రక్కను ఆవరణలోనే యొకశాసనము నాల్గుప్రక్కలను వ్రాయబడిన నల్లరాతి [illegible] పాతిపెట్టబడి యుండెను నిక్కు నిలిచియు [illegible] కాని ఒక భాగము మాత్రము [illegible] చే కొట్టబడి పెళ్ళ్ల్లూడ [illegible] బడే అక్షరము శిథిలములైపోయినవి. [illegible] మూడు భాగముల కేశాసనప్రతిబింబము [illegible] గలిగితిమి. ఆప్రదేశముకూడ [illegible] చేయింపకయుండుటచే అక్కడను [illegible] తేవిపోవలెనా యని యనిపించినది. [illegible] తీయుటలో సత్యంతసహాయకారియై [illegible] శ్రీ గుండేరావు (మాలీపటేల్) గారు [illegible] ప్రక్కనుండి శివాలయము [illegible] యుండ్లవారిని [illegible] గా మందలించి [illegible] రాయించి ముందు అట్టి చెడుపనికి బూనకుండునట్లు ప్రవర్తింప బాసచేయించుకొనిరి. ఆశివాలయమునందు ప్రత్యేకవిశేషములులేకపోయినను శిథిలావస్థలోనున్న పూర్వపుదేవాలయములలో నదియొక్కటే పునరుద్ధరించుటకు నగినయవకాశము నిచ్చునదిగా నున్నది. అప్పటి పూర్వము ఒద్దిరాజువారి [illegible] [illegible] గాని ప్రస్తుతము [illegible] యేమియు లేవు కానిఇప్పుడు కుట్టివాడలోనున్నవారు బూనుకొన్నచో నాదేవాలయమును పునరుద్ధరింప [illegible] ను ప్రజలు ప్రదేశము [illegible] చేయు చేయునప్పుడు [illegible] వారు ఈశివాలయ [illegible] విషయమై శ్రద్ధపూను [illegible] కపోయిరేమో యని శంకపొడమవచ్చును [illegible] వారికృషినీ విషయము మఱచినచో వారి [illegible] కోరికనె వేరేకపోవని [illegible].

ఇక శాసనములను జెప్పబడిన చౌండసేనానియము [illegible] గూర్చి [illegible] ఆచౌండ సముద్ర [illegible] కెఱవని తెలియనే తెలియదు [illegible] చెఱువనే [illegible] కాని పూర్వ [illegible] కొంత శిథిలములై యిటీవల బాగుచేయబడిన

చిహ్నములతో నొప్పుచుండునదితొమ్మిది గొలుసుల పొడుగుగల యీ చెఱువుకట్ట వెనుక చెప్పినట్టు కోటవైపు నున్న కొండపల్లి గుట్టలతో గలిపివేయబడినది. మేము చూచినప్పటికే చౌండసముద్రములో నీరు మిక్కిలి తక్కువగా నున్నను, అది పూర్ణముగా నిండినపుడు [illegible] చెఱువు ఆకారమునుబట్టి యీ సముద్రము [illegible] తో నుండుట [illegible]. ఆ చెఱువులో నీరున్న భాగమున [illegible] పైపువ్వులచే చెక్కబడియున్న [illegible] పంక్తులు గల శాసన మొకటి గలదట. అది తాను చూచితినన్న యొక వృద్ధమనుష్యుడు మూడు కుంటలపు [illegible] వాని నైశాన్య [illegible] వివరించుచు వ్రాయబడిన విషయము ఆశాసనమై యున్నదని మాతో జెప్పెను. కాని మేమది స్వయముగా జూచుటకు [illegible] లేకపోయెనని చెప్పుటకెంతయు జింతిల్లుచున్నాము. కొండపల్లి చెఱువు గట్టుపైని భూభాగమైయున్న యొక [illegible] యము ఆనాటనాము [illegible] భూమిలోనికి బాతుకొని పోవుచున్నది. కొండపల్లి గుట్టపై ఒకటి రెండు [illegible] విగ్రహములున్నవట కాని అవి [illegible] విగ్రహములో [illegible] విగ్రహములతో వివరించి చెప్పుటకు మాకు [illegible] పోయినది. ఈ గ్రామ చరిత్రమును ముందు మరొకప్పుడు తెలిపెదము. చెఱువు కట్ట ప్రారంభమున నొక గణపతి విగ్రహము ఒంటరిగా గానవచ్చుచున్నది.

సిక్కుల సభ

పంజాబుసిక్కుల ప్రాతినిధ్యము గోరుట

కలకత్తా [illegible] హాలులో నవంబరు [illegible] తేదినాటి మధ్యాహ్నము సిక్కుల సభ జరిగెను. అనేకరాష్ట్రముల [illegible] సిక్కు [illegible] సభకు వచ్చియుండిరి.

అధ్యక్షత వహించిన సర్దార్ ఖరక్ సింగు గారు "బెంగాలు, సంయుక్తరాష్ట్రము మొదలగు రాష్ట్రములలో సిక్కులు బలపడుచున్నారు. వారిని పరిగణింపవలెను. రాష్ట్రీయశాసన సభలందు సిక్కుల ప్రాతినిధ్య విషయమునకును, ఇన్నాళ్లు పేక్షింప బడిన సిక్కులహక్కుల వైపునకును సిక్కు [illegible] నాకర్షించుటయే యీ సభ యుద్దేశ్యము" అని చెప్పిరి.

అ[illegible]

ఆంగ్లోపర్షియన్ ఆయిల్ కంపెనీచిక్కు

౧౯౦౧ వ సంవత్సరమందు పర్షియా ప్రభుత్వమువారు ఆంగ్లో పర్షియన్ ఆయిల్ కంపెనీవారికి కొన్ని హక్కుల నిచ్చియుండిరి. ఆహక్కులకలన నదరు కంపెనీవారు పర్షియాలో నూనెబావులను వ్యాపారము చేసి ఎక్కువలాభములను పొందుచుండిరి.

నవంబరు [illegible] వ తేదినాడు ప్రెస్సుకేబిలు యిప్పుడు పర్షియాప్రభుత్వము వారీ హక్కులను రద్దుచేసినారని తెలుపుచున్నది. చాలాకాలము నుండి పర్షియా ప్రభుత్వము వారు [illegible] కంపెనీవారికి వచ్చు [illegible] కింకను [illegible] వనూలు చేయుచుండిరి. కొంతకాలము క్రిందట ప్రభుత్వమువారు ఎక్కువ లెక్కలను [illegible] విషయమై కంపెనీవారిని సంప్రదింపకోరిరి. [illegible] పర్షియను ప్రభుత్వ శాఖయందు [illegible] కంపెనీకి పపారా [illegible] కంపెనీవారు ఇంకను [illegible] అరుగుచుండిరి. అందువలన ప్రభుత్వము [illegible] హక్కులను రద్దుచేసిరి.

ఇప్పుడు పర్షియా ప్రభుత్వము వారు ఆ కంపెనీవారికి కుదిరిన యొడంబడిక ప్రకారము [illegible] మార్పులకు [illegible] రద్దు [illegible] లేదని కంపెనీవారి వాదము. ఇందువల్ల కంపెనీవారు పర్షియాప్రభుత్వమువారి నోటీసు మరల వారు విచారించవలెనని సూచించిరి. ఇందుకు ప్రభుత్వమువారు నిరాకరించినారు. కంపెనీవారు ప్రభుత్వమువారి నోటీసుకు ఒప్పుకొనకున్నారు.

ఈ కంపెనీలో బ్రిటిషుగవర్నమెంటువారికి [illegible] లక్షల పౌనుల వాటాలున్నవి. కంపెనీయొక్క మొత్తపు పెట్టుబడి [illegible] పౌనులు. డార్సీక స్సెషన్ను రద్దుచేసినవార్త లండనులో వ్యాపించి బ్రిటిషుపర్షియా ప్రభుత్వములవారలిద్దరును ఈవిషయమై [illegible] ఏదో [illegible] జీతే [illegible] కలిసికొనుచున్నది.

ఈలోగా ఆంగ్లో పర్షియన్ కంపెనీ డైరక్టర్లు లెక్కలన్ని పూర్తిగా లభించునంతవరకు డివిడెండ్లను పంచుటకు మాని [illegible].

బెంగాలు శాసనసభ

నవంబరు ౩౦ వ తేదినాడు బెంగాలు శాసనసభలో అధిక సంఖ్యాకులు నవరింపబడిన స్థానిక స్వపరిపాలన చట్టమును ఆమోదించిరి. [illegible] బెంగాలు [illegible] సెక్యూరిటీబిల్లును గూర్చి సెలెక్టుకమిటీవారు [illegible] రిపోర్టు నివేదింపబడెను. [illegible] అంతముకావించు [illegible] వారు [illegible] మొక వంగలను. అవసరమునిచ్చిన విశేషాధికారముతో అనుమానము గలవారిని [illegible] నిలిపి [illegible] సర్కారు ఉద్యోగులపై సివిలుచర్యగాని క్రిమినలుచర్యగాని దివికొనుటకు వీలు లేకుండునట్టుల బిల్లులో సెలెక్టుకమిటీవారు సవరణ చేసిరి. బిల్లులో [illegible] [illegible] శిక్షలను, [illegible] మకర్దొలను ఎగవేయుట మొదలగువానికి [illegible] క్రియలు [illegible]. ఈవిషయమున [illegible] అభిప్రాయమును [illegible] వేరుచేసిరి. [illegible] ఈ సమావేశము ముగియులోపలనే [illegible] తీర్మానములను

ప్రకారము. క్రిమినలులా అమెండుమెంటు శాసనము ననుసరించి అరెస్టుచేయబడి బెంగాలు బయటజైళ్లలో నుంచబడిన ఖైదీలకును, బెంగాలురాష్ట్రమందలి చిట్టగాంగు మొదలగుచోట్ల సేనలనుంచి నందుకయిన ఖర్చులకును మొదట బెంగాలు శాసనసభవారు కోటుచేసినమొత్తము చాలనందున యీఅదనపుమొత్తము గావలసివచ్చినది.

డిసెంబరు ౧ వ తారీఖున బెంగాలు శాసనసభ మధ్యాహ్నము కొద్దికాలము సభచేసి రెండు చిన్న అధికారుల బిల్లులను పరిష్కరించివేసెను. ఆబిల్లులలో ఒకటి గ్రామములలో యిపుడుండు స్వపరిపాలన సంస్థలకు సంబంధించినది; మొదటయుండుచట్టమునకు సవరణగానున్నది. రెండవది యింతవరకు బెంగాలు ప్రెసిడెన్సీ స్మాలుకాజెస్ కోర్టులకు సంబంధించియుండినచట్టమునకు సవరణయైనది మూడవది. బెంగాలులో విప్లవకారుల యాందోళన నణగద్రొక్కుటకు యేర్పడి అమలులోనుండు చట్టమునకు సవరణ, నాల్గవది భూమిశిస్తుల శాశ్వతము నకు సంబంధించినచట్టమును రద్దుచేయుబిల్లు.

శాసనసభలో ప్రశ్నలసమయమున చిట్టగాంగులో యిటీవలి సోదాలసందర్భమున నవంబరు ౧౬ వ తేదినాడు ౧౫౦ ముసల్మానులయిండ్లు సోదాచేయబడెననియు అప్పుడు మహమ్మదీయ స్త్రీలు చాలాక్రూరముగ చూడబడిరనియు వ్యాపించియుండిన వదంతులనుగూర్చి యొకప్రశ్న యడుగబడెను. హోంమెంబరుగారు ౨౦౦ యిండ్లు సోదాచేయబడెననియు అందులో ౫౦ యిండ్లుమాత్రమే మహమ్మదీయులవనియు ఎవరినిగాని కొంచెమైన యిబ్బందిపెట్టలేదనియు ఉన్నత బ్రిటిషు ఉద్యోగులసమక్షమున సోదాలు జరిగెననియు, అప్పుడు ఎవరుగాని ఆచటనుండిన బ్రిటిషు ఉద్యోగులకేలాటి మొరలను పెట్టలేదనియు, ౧౬ వ తేదిని పోలీసుడిప్యూటీయిన్స్పెక్టరు జనరలుగారు ముఖ్యులగు మహమ్మదీయులతో మాట్లాడినప్పుడు వదంతులకాధారములు లభింపలేదనియు చెప్పి పదేపదే వ్యాపించియున్న మొరలను విచారించుటకు కమిటీని ఏర్పాటుచేయుటను నిరాకరించిరి.

అసెంబ్లీ ఆర్డినెన్సు బిల్లుచర్చ

నవంబరు ౨౮ వ తేదినాడు అసెంబ్లీలో పత్రికలకు సంబంధించిన క్లాజులపై చర్చజరిగెను. ప్రభుత్వమువారు నిషేధించినవార్తలను ప్రకటించువారికిని ప్రజలలో మరియేవిధముననైనా వ్యాప్తిచేయించువారికిని శిక్షప్రకారము ౬ నెలలవరకు శిక్షవిధింపబడవచ్చును. అనధికారసభ్యులు కొందరు దానిని తీసివేయుటకును కొందరు దానితీక్ష్ణతను తగ్గించునటుల దానిని సవరించుటకును చేసినప్రయత్నములన్నియు వ్యర్థములయ్యెను. వోటుకు పెట్టబడినపుడు అధికసంఖ్యాకులు దానికనుకూలముగా ఓటుచేసిరి. ౨౯ వ తేదినాడు కొంతదూరము పత్రికలకుసంబంధించిన క్లాజులపై చర్చజరిగి మిగిలినతరువాత పికెటింగునుగురించిన క్లాజుచర్చకువచ్చెను. అనేకులు అనధికారసభ్యులు ఎప్పటివలెనే ఆక్లాజును తీసివేయుటకో లేక దాని యుగ్రతనుతగ్గించుటకో ప్రయత్నించిరిగాని అయుద్దేశ్యము కొనసాగలేదు. ౩౦ వ తేదినాడు జరిగినసభలో ఆక్లాజుపై ఓట్లు పుచ్చుకొనబడినపుడు అధికసంఖ్యాకులు దానికనుకూలముగా ఓటుచేసిరి. డిసెంబరు ౧ వ తేదినాడు ౮ వ క్లాజుపై చర్చజరిగెను. ఈక్లాజుప్రకారము కొడుకులు కూతుండ్లు చేసిననేరమునకు విధించుజుల్మానా తల్లిదండ్రులనుండి వసూలు చేయబడవచ్చును. అనేకులు అనధికారసభ్యులు క్లాజును తీసివేయుటకే లేక దానితీవ్రతను తగ్గించునటుల సవరించుటకో యత్నించిరి. కొందరు పిల్లలకు విద్యనేర్పుపద్ధతి సరికానందున పిల్లలు నేరముచేయుచున్నారుగాన ఆక్లాజు అనవసరమనిరి. విద్యట్లున్నప్పటికిని జబ్బుగావున దానిని సవరించని దోషము కూడ శాసనసభవారిదేనని ఒకరు చెప్పిరి. మరికొందరు తండ్రి దోషమున్నసేగాని పిల్లలనేరమునకు తండ్రిని బాధింపగూడదనిరి. తండ్రిదోషమున్నదని ప్రాసాక్యూషనువారే రుజువు చేయవలెననిరి. అయిన ధూసవరణలన్నియు ఓడిపోయి బిల్లు అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను. పిమ్మట క్రిమినలు ప్రొసీజరుకోడు ననుసరింపకుండుటకు అధికారము నిచ్చు ౯ వ క్లాజుపై చర్చ జరిగెను. అనేకులు అనధికారసభ్యులు సవరణల దెచ్చిరిగాని క్లాజునెగ్గెను. పిమ్మట స్థానిక ప్రభుత్వములకు కొన్ని నేరములను జామీనులో బడినవాని గాని తద్విరుద్ధముగగాని చేయుటకు అధికారమిచ్చు ౧౦ వ క్లాజుకూడ ఎప్పటివలెనే చర్చజరిగి గెలిచెను.

పిమ్మట ఏసంఘముమగాని గజెట్టులో ప్రకటించిన క్రమమైనదని ప్రకటించుటకు గవర్నరు జనరలు కధికారమునిచ్చు క్లాజును తీసివేయుటకు ప్రయత్నము జరిగెను. ఇట్లు క్లాజు నుంచుట అనుకూలముగ నుండెను. సత్యేంద్రనాథమిత్రగారు కొన్ని నేరములకు జామీను విముకుల లేకుండునట్లు జేయు ౧౫ వ క్లాజును తీసివేయవలెనని ప్రతిపాదించిరి. ఈ ప్రతిపాదన నెగ్గలేదు. జాధవ్గారు ఆక్రమకార్యముల కుపయోగించు సలములను వశము చేసికొనుటకు ప్రభుత్వమున కధికారమునిచ్చు ౧౭ వ క్లాజును తీసివేయుమని ప్రతిపాదించిరి. మిత్రగారు ప్రభుత్వము వశపరచుకొనదలచిన సలములలో నుండువారు వదలిపోవుటకు తగినంతకాలము నీయవలెనని కోరిరి. జాధవ్గారు సంఘములు ఆక్రమత్వమును విడనాడిన తరువాత మొదట ప్రభుత్వమువారు వాటినుండి గ్రహించినసొత్తును తిరిగి వాటికి యిచ్చివేయవలెననిరి. ఇంకొకసభ్యుడు జిల్లా జడ్జియొక్కగాని స్మాల్ కాజెస్ కోర్టులోని చీఫ్ జడ్జియొక్కగాని తీర్మానము లభించిన నుండవలెననిరి. మరియొకరు ధనమును వశము చేసికొను సందర్భములో అధికారులపై సివిల్ క్రిమినలు చర్యను దీసికొనుటకు వీలుండవలెననిరి. సవరణలన్నియు ఓడి అసలు క్లాజే నెగ్గెను.

డిసెంబరు ౨ వ తేదినాడు పత్రికలకు సంబంధించియే ప్రభుత్వమునకు విశేషాధికారముల నిచ్చు క్లాజుపై చర్చ జరిగెను. ఎప్పటివలెనే ఆక్లాజును తీసివేయుటకో దానితీక్ష్ణతను తగ్గించుటకో ప్రయత్నములు జరిగెను. తుదకన్నియు విఫలములయ్యెను. అసలుక్లాజు నెగ్గెను. డిసెంబరు ౕ౪వ తేదినాడు బిల్లు కాలమును తగ్గించుటకు ప్రయత్నములు చేయబడెను గాని హోంమెంబరు మొండిగా ౩ సంవత్సరములకన్న తక్కువ యుండగూడదనెను తుదకతనిపట్టే నెగ్గెను.

ధాన్యముల యెగుమతులు

హైదరాబాదు సికింద్రాబాదులలోనికి

౧౩౪౨ వ ఫసలీ అజూరునెలలో

ధాన్యముపేరు	నిజామురాష్ట్రమునుండి	పరరాష్ట్రములనుండి
గోధుమలు	620-1/2 పల్లాలు	946-1/2 పల్లాలు
గోధుమపిండి	4-1/2 పల్లాలు	4441-1/4 పల్లాలు
వడ్లు	416-1/4 పల్లాలు	0
బియ్యము	12451-3/4 పల్లాలు	18920-3/4 పల్లాలు
జొన్నలు	540 పల్లాలు	2197 పల్లాలు
బాజ్రా	49-1/2 పల్లాలు	0
రాగులు	0	0
ఉలవలు	1242 పల్లాలు	0
ఎల్లగివిత్తులు	0	0
ప్రత్తిబేలులు	0	23
నెయ్యి	436-3/4 పల్లాలు	549 పల్లాలు
తేయాకు	0	158-1/4 పల్లాలు
చక్కెర	0	2595-1/2 పల్లాలు

అహమ్మదాబాదు సనాతనధర్మ సభ

గవర్నరుకు సన్మానపత్రము

అహమదాబాదు డిసెంబరు ౪

మీరు మతవిషయములో కలుగజేసుకొనక యుండుట చూచెను. అస్పృశ్యత విషయమున సనాతనుల భావములను గౌరవింపవలెనని ఆపీరు గవర్నరుగారికి సన్మానపత్రము నిచ్చుచు విన్నవింపదలచిరి. చాలమంది నూతననాయకులు గవర్నరును సందర్శించెదరు. మీరు మహాజనులపై సంతకములు చేయించుచున్నారు.

అ. ప్రె.

'డాక్టర్ మూర్తి'స్

ఆడంబరముకాదు "జీవసుధ" అనుభవమే కారణము. మోసముకాదు!

శుక్లనష్టము ప్రమేహము (గనేరియా) బహుమూత్రము క్షయ మలేరియ మొదలగు మహారోగములచేగాని రక్తము పల్చబడి కండవృద్ధి, ధాతుపుష్టి తగ్గినను దేహమనోబలములు నిరసించినను దాంపత్య సుఖానురాగ శక్తిలేకపోయినను, అట్టివారికి అత్యద్భుతమగు బలమునొసగు రాజౌషధము "డాక్టర్ మూర్తి'స్ జీవసుధయే" దీని ననేకులు పరీక్షించి యున్నారు. జీవితాశ వీడి రోగులు, స్త్రీలు, వయోవృద్ధులు మా జీవసుధను సేవించి జీవశక్తులను పొందియున్నారు.

వెల ౧ పౌను రు ౪-౦-౦

ప్రసాదిక

(స్త్రీలపాలిటి కల్పతరువు)

ఋతుశూలలు, ఋతుబద్ధము, ఎరుపు, తెలుపు వ్యాధులు గర్భసంబంధమైన రక్తశుద్ధి లేని గర్భశయమును చక్కపర్చి గర్భధారణ యోగ్యముగును. అనేకులువాడి సౌఖ్యమును పొందిరి.

వెల పౌను రు ౪-౦-౦ ౦౪ పౌను రు ౨-౪-౦

మహాభృంగామలక తైలము


మెదడును చల్లపరచి శిరోవాతములను పోగొట్టును

వదా రు ౧-౦-౦ మాదీఫల రసాయనం:— సర్వపైత్యనివారిణి. వెల సీసా రు ౧-౦-౦ అర్శమొలార్తిఘ్నం:— అన్నివిధములైన అర్శమొలలు గ్యారంటిగా మానిపోవును వెల ౦౪ పౌను రు ౨-౦-౦

గనేరియా స్త్రీల తెలుపు బహుమూత్ర అస్మరి క్షయ అరికెమొలల శుక్లనష్టము మొదలగువారికి గ్యారంటి ఔషధము లియ్యబడును. ఒకసారి వాడిన తెలియును.

డాక్టరు కృష్ణమూర్తి శ్రీకృష్ణకుటీరము (హనుమకొండ) పోస్టు యూజంటు భవాని కంపెని నల్లగొండ (నిజాం)

సమస్తమయిన సంస్కృతాంధ్ర గ్రంథములు ఔషధములు సామానులకు మాకువ్రాసిన బడయగలరు. మా పూర్తి పట్టీలుగా కోరినవారికి ఉచితముగ పంపబడును.



విద్యావ్యాప్తి కార్యములు

రైతుల కృతజ్ఞత

ఈ మధ్యమాకు కొన్ని పల్లెలనుండి అచటవిద్యావ్యాప్తికై మ॥ ఘ॥ వ॥ ప్రభుత్వమువారుచేసిన సహాయ్యమును దెల్పు వార్తలు దెంచినవి. ఇట్లు క్రమముగా మనరాష్ట్రమునందు విద్యను వ్యాపింపజేయుటకై ప్రభుత్వమువారు యత్నించుటముదమును గూర్చువిషయము.

దై ౧౯ వ తారీఖునాడు వైరాప్రాజక్టు ప్రాంతమునుంచి వచ్చిన యొకవార్త "వైరాప్రాజక్టు గ్రామముల తనిఖీ" యను శీర్షికతో మా పత్రికయందు ప్రకటింపబడియుండెను. అందు సోమవరం పాఠశాలకు ద్రవ్యసహాయమును ప్రసాదింతుమని ఆ పాఠశాలను బోయిన ఆబాను నెలలో పరీక్షించియుండిన అలీజనాబు అవ్వలుతాలూకుదారు సాహెబుగారు సెలవిచ్చిన విషయము గలదు. అట్లే వైరాపాఠశాలకు మఱియొక ఉపాధ్యాయుని అధికముగా పంపు యేర్పాటుచేయుటకు గూడ అవ్వలుతాలూకుదారు సాహెబుగారు ప్రసాదించి యుండిరి.

నేటి గ్రామవార్తలో వరంగల్లు జిల్లాలోని కొణిజర్ల గ్రామమందు ౨౭-౧౨-౪౧ నుంచి ఒక పాఠశాలను విద్యాశాఖవారు స్థాపించినారనియు ప్రస్తుతమొక యుపాధ్యాయుని మాత్రము బంపినారనియు ఒక వార్త గలదు. ఈ గ్రామమందలి రైతులు తమ బాలురకు విద్యగరుపు నేర్పాటులు గావించినందులకై మ॥ ఘ॥ వ॥ నిజాము సర్కారివారి యెడల కృతజ్ఞతను దెల్పుచున్నారు.

ఈ వార్తలను బట్టిచూచినచో మన రాష్ట్రమందలి రైతులు తమ బాలురకు చదువునేర్పించు యవసరమును గుర్తించినటుల గినబడును. తమ శాంతతో యుపేక్షితముగాకున్నచో, ఆ విద్యను ప్రసాదించుట కనుగ్రహించిన మ॥ఘ॥వ॥ నిజాము ప్రభువుగారియెడ ఎందుకు కృతజ్ఞతను జూపుదురు విద్యావ్యాప్తి యవసరమును గ్రహించి అందుకు తగిన సదుపాయములను కల్పించిన విద్యాశాఖవారు ఎంతయు ప్రశంసనీయులు.

ఇతరదేశములయందు అధికమగు ద్రవ్యము విద్యకై వెచ్చింపబడు చున్నది. విద్యమానవునియందు అణగి యున్నశక్తిని లేపి వృద్ధిచేయును. ఆశక్తి వృద్ధియైనపుడు ముందుకంటె యెక్కువ ధనమును సంపాదించుటకు యోగ్యత యేర్పడును. అందువలన విద్య దేశమందు చక్కగా వ్యాప్తిగాంచిన చో ధనముకూడ అభివృద్ధియగుటకవకాశము మెండు ప్రభుత్వమువారికి కష్టము విశేషములేక, తమఖర్చులకు తగినయాదాయమును ప్రజలనుండి వసూలుచేయుటకు అవ్వుడు వీలగును. ఇప్పుడు విద్యాభివృద్ధి విశేషముగ నుండు దేశములే నాగరికప్రపంచమునందు అగ్రస్థానమును వహించియున్నవి.

మన ఇండియాదేశములో విద్యపై వెచ్చింపబడు ధనము చాలతక్కువ విద్యచక్కగా వ్యాప్తిగాంచలేదు మన నిజాము రాష్ట్రమునందు విద్య వ్యాపించుటకు బ్రిటిషు ఇండియాలోకన్న యెక్కువ యవకాశమున్నది. ప్రతిగ్రామమందు అధమపక్షము ప్రారంభ విద్యనైన కల్పించుటకు వెంటనే యేర్పాట్లు అవసరములు విద్యయన ప్రభుత్వమువారి సహాయము యెక్కువగా కావలసి యుండును.

మహా ఘనతవహించిన నిజాముప్రభుత్వమువారు తమరాష్ట్రమందలి ప్రతి గ్రామవాసిని ప్రారంభవిద్యనైన గలవానిని జేయుటకు క్రమమైన ప్రయత్నములు సలుపగలరని నమ్మిట కవకాశమున్నది.


ఆర్మూరు గ్రామమున కాపేరెట్లు

నవనాథసిద్ధుల గుట్టనుబట్టియా?

మా యార్మూరు విలేఖరి ఆర్మూరున కాపేరెట్లువచ్చినదో కొంత వివరము దెల్పుచున్నాడు. ఇది చిత్రముగ నున్నది. ఆర్మూరు గ్రామమునందు నవనాథసిద్ధుల గుట్టయని ప్రసిద్ధిజెందిన పర్వత మొకటి గలదట. ఆపర్వత ప్రాంతమందెటు జూచినను వృక్షము కనబడుటలేదట. పర్వత శిఖరమునందు తపస్సు కనుకూలించు శాంతమగు గుహలు కొన్ని యున్నవట. ఈగుహలలోనికి కరదీపికలు లేనిది పోవుట యసాధ్యమట. కొన్ని స్థలములలో శిలావిగ్రహములు స్థాపితములై యున్నవట. జలసమృద్ధియు గలదనియు- యిదివరలో మహాశివరాత్రి కిచట జరుగుచుండిన రథోత్సవ మిపుడు నిర్బంధింపబడినను స్థానిక భజనమండలి వారు మహాశివరాత్రికి స్వల్పముగ శివరాత్రోత్సవము జరుపుచున్నారనియు, యీపర్వతమునం దపుడప్పుడు నవనాథుల దర్శనముకూడ లభించుచున్న దనియు విలేఖరి దెల్పుచున్నాడు. నవనాథ దర్శనలాభము చేతనే ఆర్మూరికి నవనాథపురమని ప్రతినామ మొకటి పెట్టబడినదనియు, రూఢినామమగు "ఆర్మూరు" పదమైనను ఆరు మూడు అనగా తొమ్మిది యనెడు అర్థమును దెల్పుటచే నవనాథ (నవయనగా ౯) పదమున కనుకరణముగా నున్నదనియు, అందువలన ఆర్మూరను పేరున నవనాథసిద్ధుల గుట్టయుండుటవలననే కలిగియుండ వచ్చుననియు గూడ మావిలేఖరి సూచించుచున్నాడు. ఈ వివరణము చాల యుక్తియుక్తముగ నుండుటచే సరియైనదని తోచుచున్నది. ఈపర్వతమునకు సోపానపంక్తి లేకున్నను కొద్దిశ్రమతో పైకిపోవచ్చునట.

రావురాం భాయస్టేటు వ్యవహారము

రాజారావు రాంభాయస్టేటు వ్యవహారములలో న్యాయమూర్తులు జేసిన పరిష్కారమును యగ్జిక్యూటివు కౌన్సిలు యొక్క అధ్యక్షునకు పంపుచున్నారనియు, తర్వాత అధ్యక్షుడు తనయభిప్రాయములతో కూడ పరిష్కారమును మ॥ ఘ॥ వ॥ నిజాముగారికి పంపుచున్నారనియు. ప్రభువుగారు తమయిష్టము ప్రకారము పిర్ణయమునైన జేయవచ్చుననియు తెలియుచున్నది.



కాలమాన నివేదిక

౧౩౪౭ ఫ. దై ౧౫ తారీఖుతో
అంత్యమగు వారము

ముఖ్యవిషయము

శీతోష్ణస్థితి

బీదరు, మెదకు, మహబూబునగరు, నిజామాబాదు జిల్లాలలో తప్పమిగిలిన వాటిలో అచ్చటచ్చట కొద్దివానలు పడినవి. నిజాంరాష్ట్రమున కంతయు సరాసరి ౧౯ ..వరిసినది. వరంగల్లులో ౧౯౦" దియోద్రగులో ౧.౮౦ .ఇవియే పెద్దమొత్తములు.

పైరులు

బీదరు నిజామాబాదు భాగములలో చెఱకు బాగున్నది. ఖరీపు అబీకోతలు జరుగు చున్నవి. బీదరులో కొన్నిచోట్ల ఖరీఫునకు ఎలుకలవల్ల నష్టము కలిగినది. నిజామాబాదులో కొన్నిచోట్ల అబీకవర్షము చాలకయు తెగలు పట్టియు నష్టంగలిగినది కరీంనగరులో తెగులువల్ల ఆబీకినష్టము కలిగినది. రాబీబాగుండియున్నది కొన్నిచోట్ల కలుపుతీయు చున్నారు. కరీంనగరులో కొన్నిచోట్ల రాబీలేతగా నున్నపుడే తెగులుపట్టి పాడయినటుల దెలియు చున్నది.

వ్యవసాయసామగ్రి

గడ్డి, పశువుల మేతచాలినంత యున్నది. బీదరు మహబూబునగరు, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలలో పశువుల వ్యాధి ఎక్కువగా యున్నది.

ధాన్యముల ధరలు

ఈవారమున రాష్ట్రమున కంతయు సరాసరి ధరలు.

గోధుమలు	1 హాలీరూపాయకు	8¼ శేర్లు
బియ్యము	"	8 "
జొన్నలు	"	16½ "

ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

ఈక్రింద యిచ్చియున్న సంఖ్యలు హైద్రాబాదులో ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని-నగరము, చదర్ఘాటు, సరిహద్దు గ్రామములు సైన్య ప్రదేశము, రెసిడెన్సి, సర్కారువారి యారోగ్య శిబిరములు-వీటియందు అయాతేదుల ఆరాత్రివరకు ప్లేగుతగిలిన వారియొక్కయు, ప్లేగువల్ల చచ్చినవారియొక్కయు మొత్తములను తెలుపును.

తేది	ప్లేగు తగిలినవారు	ప్లేగువల్ల చచ్చినవారు
౨-౧-౨-౩-౭	౩౫౪	౨౩౧
౩-౧-౨-౩-౭	౩౬౦	౨౪౩
౪-౧-౨-౩-౭	౩౬౪	౨౪౬
౫-౧-౨-౩-౭	౩౬౯	౨౩౪

డిసెంబరు ౨ వ తేది నాడర్ధరాత్రివరకు ప్లేగుటీకొలువేసినవారి సంఖ్య ౬౪౩౩౯. తక్కునర్లోజులలోను ౫ వ తేదినాడర్ధరాత్రి వరకును వారిసంఖ్య ౬౫౬౯౫. ౫ వ తేది అర్ధరాత్రివరకు పరిశుద్ధిచేయబడి పొగవేసిన యిండ్లసంఖ్య ౨౯౫౬. సర్కారువారి యారోగ్య శిబిరములలో జనసంఖ్య ౧౧౦౦౦.

ఉస్మానియా యూనివర్సిటీ కాలేజిదినము

ఉస్మానియా యూనివర్సిటీ కాలేజి దినమువచ్చే వారము జరుగును యుపన్యాసము, వ్యాసరచనము, ఆటలుమున్నగువానిలో పోటీపరీక్షలు జరుగును.

రెసిడెన్సీ బజారులోని బాలికోన్నతి పాఠశాల

రెసిడెన్సి బజారులోని బాలికోన్నతి పాఠశాలలో చదువు ౫ గురు విద్యార్థినులు కొత్తగారి విశ్వవిద్యాలయము మెట్రిక్యు లేషను పరీక్షకు పోయిరి. వీరికి విద్య ఆంధ్రభాషామూలమున నేర్పబడి యుండుటచే ప్రశ్నపత్రములుకూడ భాషలోని కనువదింప బడినవి.

మహాఘనత వహించిన నిజాము గారి సంస్థానపు రైల్వే

నోటీసు

౧౯౩౭, డిసెంబరు, ౧౫వ తారీఖునుండి బ్రాడ్‌గేజిమీదను మీటర్‌గేజిమీదను నడచు క్రిందచెప్పియుండు బండ్లయొక్క రాకపోకల కాలములు క్రిందచూపినరీతిగ మార్చబడును.

బ్రాడ్ గేజి

నెం ౧౪ రు డౌను ఫాస్టు మిక్సెడుబండియు నెం ౨ రు డౌను ప్యాసెంజరుబండియు డోర్నకల్ జంక్షనును ఉదయము ౬-౪౫ గంటలకును, సాయంత్రము ౭-౪౦ గంటలకును క్రమముగావదలి బెజవాడకు ఇప్పుడుచేరుకాలముననే చేరును.

నెం ౪రు డౌనుప్యాసెంజరు వికారాబాదును మధ్యాహ్నము ౨-౧౦ గంటలకు వదలి హైద్రాబాద్ బ్రాడ్‌గేజికి సాయంత్రము ౪-౫ గంటలకును సికంద్రాబాదుకు ౪-౪౯ గంటలకును వచ్చిచేరును. ఖైరతాబాదు, హుస్సేనుసాగర్ జంక్షన్, జేమ్సుస్ట్రీటువద్ద నిలుచును. ఈ బండి హైద్రాబాదు బ్రాడుగేజికివచ్చినతర్వాత ఖైరతాబాదువద్ద ఆగిపోవును.

నెం ౪ రు డౌనుప్యాసెంజరు డోర్నకల్లుకు పొయ్యేటందుకు సాయంత్రము ౫-౩౦ గంటలకు సికంద్రాబాదును వదలును. మౌలాలి దగ్గరనిలుచును.

మీటరు గేజి

	34 ప్యాసెంజరు
హైద్రాబాదు యం. జి.	పో. 07-10
సికింద్రాబాదు	రా. 07-35 పో. 08-02
నిజామాబాదు	రా. 12-32 పో. 12-52
పూర్ణా	రా. 16-47 పో. 16-58 పైనేమియు మార్పులేదు.

	37 ప్యాసెంజరు	
మహబూబునగరము	పో. 08-25	
యాకత్పురము	రా. 11-18	
హైద్రాబాదు యం. జి.	రా. 11-23	
సికింద్రాబాదు	రా. 11-50	
	45 మిక్సెడు	
పూర్లి-వైజనాథ్	రా. 05-30	
పర్భని	రా. 07-00 పో. 07-30	
		యస్. కోచ్
పూర్ణా	రా. 08-51	
హింగోలి		పో. 21-00 రా. 24-00

	31 ప్యాసెంజరు	53 ప్యాసెంజరు
మన్మాడు	పో. 11-28	
జాల్నా	రా. 16-30 పో. 16-43	
పర్భని	రా. 19-49 పో. 19-55	
పూర్ణా	రా. 20-41 31 మిక్సెడు పో- 21-05	పో. 09-25
నిజామాబాదు	రా. 01-48 పో. 02-08	రా. 13-41 పో. 14-01
సికింద్రాబాదు	రా. 08-20 పో. 08-48	రా. 19-25 పో. 19-50
హైద్రాబాదు యం. జి.	రా. 09-05	రా. 20-10
		యస్. కోచ్
హింగోలి		పో. 06-00
పూర్ణా		రా. 09-00
	44 మిక్సెడు	
పూర్ణా	పో. 10-40	
పర్భని	రా. 12-00 పో- 13-00	
పూర్లి-వైజనాథ్	రా. 16-30	

పరినరపు రైల్లకాలములో కొద్దిమార్పులుండును

పూర్తి కాలవివరములకు ౧౯౩౭ డిసెంబరు పాకెట్టు టైంటేబిలును స్టేషనువద్దనుండు షీటుటైంటేబిలునుచూడుడు.

చీఫ్ ట్రాన్స్పోర్టేషను సూపరింటెండెంటుగారి ఆఫీసు,
సికింద్రాబాదు దక్కన్
తేది ౧ డిసెంబరు, ౧౯౩౭

(ఆజ్ఞచేత)
డబ్ల్యు. యి. విల్లియమ్స్,
చీఫ్ ట్రాన్స్పోర్టేషను సూపరింటెండెంటు

పల్లెటూరి ప్రజల నివేదనము

ఆబ్కారీ అమానీపద్ధతి; గ్రామప్రజల యిబ్బందులు

భువనగిరి.—

తాటిచెట్లు ఈతచెట్లు గ్రామప్రజలకు అందులో ముఖ్యముగా రైతులకు, అత్యంతోపయోగకరములైనవి. గ్రామవాసులు వీటినుండి పొందు లాభము లపరిమితములు. రైతు తనవ్యవసాయమున కవసరమగు యెన్నివిషయములలో వీటిని వాడుచున్నాడు. తాటిఈతనారలచే వ్యవసాయమున కవసరమగు త్రాళ్లు, పగ్గములు- మోటకుమోకులు. తయ్యారుగావించుకొని లాభపడుచున్నాడు. గ్రామములయందుండు బీదప్రజలెందరో తాటికట్టెలు, తాటికమ్మలను, కుటీరనిర్మాణమందుపయోగించుచున్నారు. ఎందరో తాటి ఈతపీచులను మట్టలను వంటకొరకై కాల్చుచున్నారు. కుమ్మరివాండ్లు కుండలుగాల్చుటకై చాకలివాండ్రు బట్టలుదుకకొట్టుటకై వీటనేవాడుదురు. వేయేల నీగ్రామవాసులకు ఈ చెట్లచే లభించు మద్యము నష్టదాయకమైనను వానిచే లభించు ఇతరవస్తువులుమాత్రము మిగుల లాభకరముగా నున్నవి.

ఆబ్కారీ మహాకమావారు గత రెండుసంవత్సరములనుండీ భువనగిరి తాలూకాయందు పూర్వపరిపాలనాపద్ధతిని విసర్జించి అమానీపద్ధతి మద్రాసుపద్ధతిని ప్రారంభించినారు. ఈ పద్ధతియందు గ్రామవాసులు తాటి ఈతచెట్లచే పొందుచున్నలాభము నిషేధింపబడుచున్నది. అమానీపద్ధతి నవలంబింపబడిన ప్రతిగ్రామవాసులును ఇబ్బందులకు పాలగుచున్నారు. మొహతెమీం ఆబ్కారీ ఆజ్ఞగైకొననిదే, ఏవస్తువుగూడ నుపయోగింపబడగూడదని బీదగ్రామప్రజలు నిర్బంధింపబడుచున్నారు. ఈ విధమగు నిర్బంధముచే గలుగు పర్యవసానమేమనగా గ్రామప్రజలు బీదలు అజ్ఞానులగుటచే మొహతెమీంగారి ఆజ్ఞపొందుట అసంభవమగుటచే ఆబ్కారీ చిన్నఉద్యోగులకు గ్రామములయందు ప్రజలనపీడించి లంచములు గైకొను అవకాశమెక్కువగా లభించినది. చిన్నచిన్న విషయములయందు మొహతెమీం కచేహరికివెళ్లి ఆజ్ఞపొందుట బీద అజ్ఞానప్రజలకెంతి కష్టతరమో ఆబ్కారీ శాఖవారే గ్రహించెదరుగాక.

రైతులకధికారమిచ్చిన అనాలోచితముగా గోసి చెట్లనన్నిటిని చెడగొట్టెదరని ఆబ్కారీ మహాకమావారు కారణములను జూపింప వచ్చును. ఇట్లనుకొన బనిలేదు. రైతులు అంతగా విద్యావంతులుగాకపోయినను అవివేకులుమాత్రము గారు. రైతులు చెట్లను చెడగొట్ట నిష్టముగలవారైన, నేటివరకొక చెట్టుగూడా నుండకపోయెడిది.

ఆబ్కారీ నాజింగా రగు బరోబాగారు న్యాయపూర్ణులని వినబడుచున్నది ప్రజల కష్టములను తొలగించెదరని ఆశించుచున్నారు మొన్నవారు భువనగిరికి వచ్చినప్పుడు భువనగిరి యందలి కొందరు రైతులు పై నిర్బంధములను తొలగించ గవరులకు దరఖాస్తు వారి సన్నిధానమునందుంచుకొనిరి. నాజింగారు న్యాయ మాలోచించి, ప్రజలు అమానీ పద్ధతికి ముందే విధముగ అజ్ఞలేనిది తాటి ఈతచెట్లు భాగములు వాడుకొనుచున్నారో ఇప్పుడు గూడా నటువంటి సౌకర్యములే కలిగించెదరని ప్రార్థించుచున్నారు

ఇట్లు
ఒక రైతు

—

మ॥రా॥గణేబు కృష్ణరాయులవారి ప్రశస్త గుణములు

—

రెడ్డిపేట, 1-2-42

ఈగ్రామము కామారెడ్డికి ౭ మైళ్లదూరమున గలదు. యిచ్చట మహారాజశ్రీ గణేబు కృష్ణరాయులు చాల దాతలు వీరు సర్వమత సఖ్యభావముతో భూర్యన్న దానములజేయుచు తమ చెవినిసోకిన ప్రతిధర్మకార్యమునకును చేయూత నొసగుచు, నానావిధపండిత పారిజాతులని ప్రసిద్ధినందియున్నారు. వీరు వత్సరమున కొకతూరి ఆశ్వీజ శు॥ ౧ నుండి ౧౦ వరకు దేవీనవరాత్రోత్సవము నతివైభవోపేతముగా జరుపుచున్నారు. ఆసమయంబున యెందరెందరో సంగీతపండితులు, శాస్త్రిపండితులు, కవులు మొదలగువారరుదెంతురు. ప్రతిదినమెన్నియో సభలు జరుగుచుండును. వీరిసాహాచర్యమున నిక్కడిప్రజలు పల్లెటూరివారైనను. యెంతయో నాగరికులయినారు. పై ప్రభువుగారు కేవల సనాతనపద్ధతినేగాక అధునికపద్ధతి నెక్కువప్రేమించుచుండెదరు. మొన్న నవరాత్రిసందర్భమున వే॥ పండిత పదిరె కృష్ణశాస్త్రిలగారి యష్టావధాన మొకటిజరిగినది. దానిలో వారుచెప్పిన ప్రతిపద్యము శబ్దార్థాలంకృతివంతమై, యెక్కడని రసాభాసమునుజేయుచు నదుత్తరముగా నగపట్టుటచే యీయనవధానము సర్వజనశ్లాఘ్యమయ్యెను. తగిన సన్మానములభించెను. ఇట్టిభావావంతుల గౌరవించుచున్న పై ప్రభువుగారికి వారిసంతానమునకును సర్వేశ్వరుడెల్లో ధికాయురారోగ్యైశ్వర్యముల ప్రసాదించుగాత.

ఒకవిలేఖరి

—

నూతన పాఠశాలస్థాపన రైతులకృతజ్ఞత

—

కొణిజర్ల, ౨౬-౨-౪౨

ఈగ్రామము వరంగల్‌జిల్లా ఖమ్మంమెట్టుతాలూకాలో చేరినది. ఈగ్రామములో మర్కుంచ ౨౬-౧౨-౪౧ ఫసలీ నుంచి మాబీదరైతులబాలుర విద్యాభివృద్ధికొరకు విద్యాశాఖవారు ఒకలోకల్‌ఫండు పాఠశాల (ఇరువురు ఉపాధ్యాయులు గలది) స్థాపించినారు. ప్రస్తుతము ఒకఉపాధ్యాయుని మాత్రమే పంపించినారు. ఇపుడు పాఠశాలయందు యేబదిమంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారు. ఉపాధ్యాయుడు రామచంద్రరంగారు) కూడ శ్రద్ధవహించి విద్యాభివృద్ధికై పాటుపడుచున్నారు. ఇంకను బాలురు వృద్ధికాగలరు. బాలరవిద్యావిషయమై సహాయమొనరించిన దయామయులగు విద్యాశాఖాధికారులకు కృతజ్ఞతావందనములర్పించుచూ పలువిధములగు సౌఖ్యముల నొసగూర్చి రక్షించుచున్న మ॥ ఘ॥ శ్రీ శ్రీ నిజాం ప్రభువుగారికి శ్రీ వారి సంతతికిని, ఆయురారోగ్య సంపదల నిచ్చుగాకయని భగవంతుని మనఃపూర్వకముగా యిచటిరైతులు ప్రార్థించుచున్నారు.

EDSU Fabrics ను గురించి

మీ స్నేహితుల నడుగుము!

మీ స్నేహితులు చాలామంది వారి స్వంతమునకు వారికుటుంబములకు, వారియిండ్లకు యడ్సువస్త్రములను వాడుచున్నారు. ఈ క్రొత్తసరకునుగూర్చి వారియభిప్రాయము నడిగి తెలిసికొనుము.

[illegible] క్రొత్త [illegible] యడ్సు వస్త్రములు ఆశ్చర్యము గల్గించునంత తక్కువవెలలకు [illegible] వారుకూడ నమ్మకములేకయే యుండియుందురు. అయితే వారొకసారి కొన్నతరువాత వారికి నమ్మకము కల్గినది.

వారు పట్టుగుడ్డలకొఱకును, చీరెగుడ్డలకొఱకును, టీగుడ్డలకొఱకును, [illegible] మేలు [illegible] యడ్సువస్త్రములు [illegible] గలవనియు, గట్టివనియు, [illegible] [illegible] చేసియుండలేదనియు వారు [illegible].

కప్పుకొను గుడ్డలు

అసమానమైన రకము. [illegible] గ్యారంటీ [illegible] ౧ కి ౧౧ ౧. మొదలు. [illegible] వెల్పు ౪ ౧కి ౧౨ ౫ ౯ పై. [illegible] వెల్పు ౪ ౧కి ౧౫ ౬ పైలు.

చీరెగుడ్డలు

పట్టువలెకనబడునట్టి [illegible] వాయిలుకో [illegible] చిత్రములు [illegible] [illegible] మొదలుకొని గలవు. ఇంకను [illegible] అలంకార వస్తువులు [illegible] గలవు.

మావద్ద స్టాకులో నూ [illegible] యున్నవి. వాటిలో ము [illegible] మా [illegible] మేము [illegible] స్టాకులో [illegible] ఒకవేళ మెన ఆశ్చర్య [illegible] కలిగించును.

(ఇచ్చిన ధరలు హోల్ సేల్.-)

SEAL OF EDSU

యడ్సు వస్త్రములన్న టిక్కెట

యీ టిక్కెట్టు గమనింపుడు

కిటికీగుడ్డలు

కిటికీగుడ్డలను, [illegible] కప్పుటకును [illegible] ఇవియే వాటికి. ఎంపిక [illegible] గ్యారంటీ నిజముగా [illegible] అంచులు గలవి గజము ౧కి [illegible] ౯ పైన మాకొలెన గజము ౧ ౬ ౫ ౩. ౩ పై.

EDSU Fabrics

యడ్సువస్త్రములుఅల్లాఉద్దీన్సుబిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాద్.

వివిధవార్తలు

ఆర్ డబ్ల్యుహాడ్సను అను ఒక యూరపీయ తేయాకుతోటపనివాడు లైసెన్సులేకయే ఆయుధమును మందును ఉంచుకొనెనని ౧ సంవత్సరపు కఠిన శిక్ష విధింపబడెను అతడు నేరము నొప్పుకొనుచు బీదవాడను మన్నింపుమనెను.

ఈజిప్టులోని వాఫుదుపక్షము ఒక గొప్ప జాతీయపక్షము దాని కార్యనిర్వాహక వర్గమందు సభ్యులలో ౫ మంది రాజీనామా ఇచ్చినారు అవర్గమున కధ్యక్షుడైన నహస్ పాషా గారును వారియను యాయులును స్వాగమును ముఖ్యముగా నెందుచుండుటచే యీ సంఘర్షణ జరిగినది

పోయిన సెప్టెంబరు నెల ౪ వ తేదినాడు డక్కా రైలు స్టేషనువద్ద ౧ కవర్నరుని పిస్టోలు చూపి బెదరించి వానిడబ్బును లాగుకొని పరుగెత్తినారను నేరమునకై డక్కా స్పెషలు మేజిస్ట్రేటుగారు ముగ్గురిలో నాయకుడని యొకనికి ౧౦ యేండ్లకఠినశిక్షను, తక్కిన యిద్దరికి ౫ సంవత్సరముల శిక్షను విధించెను

ఇండియా వాణిజ్యము సంకుచమగుటచే, ఆటావా యొడంబడికను తగినంతకాలము పరీక్షింపవలెననియు, అందువలన ఆర్థిక పరిస్థియందు ఒడంబడిక చేయు మార్పును సరిగా గ్రహించుటకై వీలుండుననియు అవధికొరకు సభ్యులెక్కువగా జేరిన యొక కమిటీ ఒడంబడిక యొక్క ఫలితములను పరిశీలించి ప్రతిసంవత్సరము ప్రకటన చేయుచుండవలెననియు తగినంత పరిశీలన ఒడంబడిక యిండియా లాభకరముగ ప్రతికూలముగ దేలుచో దానిని రద్దు చేయవలెననియు ఇండియన్ అసోసియేషను కార్యనిర్వాహకులు నిశ్చయించుకొనినారు

---

౨౯ వ తేదినాటి బొంబాయి శాసనసభా సమావేశమందు హోంమెంబరుగారు ప్రవేశపెట్టిన సవరణ యంగీకరింపబడెను అందుచే ప్రకారము ఆ నవాను మీద పోలీసు యుద్యోగి యొకరికైనను అరెస్టు చేసినను గవర్నరుగారికి నిర్బంధితుని వాఙ్మూలము తో కూడి ఒక రిపోర్టును బంపవలెను గవర్నరు దానినంతయు విమర్శించి వదలదగియున్నచో నిర్బంధితుని వదలుటకు అధికారము గల్గియుండును

నవంబరు ౨౦ వ తేదినాడు డాక్టరు మహమ్మదు ఆలము గారు కలకత్తాకు వచ్చిరి జె సి రాయ్‌గారును ఎస్ సిల రత్న సర్కారుగారును వారిని పరీక్షించిరి పండిత మదన మోహన మాలవ్యాగారును మౌలానా అబుల్ కలాం ఆజాదుగారును ఆలంగారిని దర్శించిరి

లండను పార్లమెంటులో ఒక సభ్యుడు ఇండియాలో రైల్వేలకు రావలసిన సామగ్రి హిందూదేశమందే సంపాదించు వ్యాపారము ... సభకు చూపినట్లు యూరపు ... ఇండియా మంత్రిగారు సూచించెను ఇండియా మంత్రిగారు ... ఏలుగ ...

మిడ్నపూరు గ్రామములపై జుల్మానా

బెంగాలు గవర్నరు ౨౦౦౦ రూపాయిల విధించుట

కలకత్తా, నవంబరు ౩౦

బెంగాలు గవర్నరుగారు యగ్జిక్యూటివ్ కౌన్సిలువారితో ఆలోచించి మిడ్నపూరు జిల్లాలోని ౧ గ్రామములపై రూ ౨౦౦౦ లను జుల్మానా విధించినారు ... శాసనము లకు లొంగక పన్నులు చెల్లించక ... గ్రామము లవారు ... ఉత్తర ప్రదేశము లలోని కొన్ని తాలూకాలలో నోటు చిక్కుచున్న గనుక ... జుల్మానాలు విధింపబడినవి ఇంతకుపూర్వము ఆ జిల్లాలోనే ౧౦౦ రూపాయల జుల్మానా నాల్గు గ్రామములపై విధింపబడియుండెను

(స్వ ప్రె)

అస్పృశ్యతా నివారణము

అస్పృశ్యుల యాలయప్రవేశమునకై తిరువాన్కూరులో ప్రచారము చేయుటకు సంచారము సల్పుచుండిన యొక జట్టు ౨౭ న బహిరంగసభ జరిపి ౭ దేవాలయములలో నస్పృశ్యులకు ప్రవేశమును సంపాదించి ౨౧ వ తేదినాడు గురువయూరుకు జేరెను ఇప్పుడు మలబారు జిల్లాలో ప్రచారము చేయుచున్నారు.

కళ్లికోట తాలూకా అస్పృశ్యతా నివారణసభ నవంబరు ౨౦ వ తేదినాడు కళ్లికోటలో ఒకసంపన్నురాలు బ్రాహ్మణ స్త్రీ యధ్యక్షతను జరిగెను సభలో కేలప్పనుగారు అస్పృశ్యులకు గురువయూరు దేవాలయమును తెరువవలసినదనియు, కులభేదములు పాటింపకూడదనియు ఉపన్యసించిరి.

బొంబాయిలోని అస్పృశ్య కార్మికులకు చౌక బాడుగ కొట్లను కట్టించుటకును ఫలహార మందిరముల నేర్పరచుటకును, వారి బిడ్డలకు విద్యాశాలలను చదువుల నేర్పు ఏర్పాటులను చేయుటకును, యింకను అటువంటి వివిధ సౌకర్యము లభింపజేయుటకును బొంబాయి నగరమందు అస్పృశ్యతా నివారణ సమితి యేర్పడెను సమితి యొక్క ఆధ్యక్షులును యిద్దరు సభ్యులును గాంధిగారి సలహా గైకొనిరి

వివిధదేశముల నౌకా యజమానులు లాకర్నోట సభచేసి వస్తువినిమయము లేకి నాగరికత నిలువజాలదని నిర్ణయించిరి ప్రతిదేశము తినవలసినంత పదార్థము దానిలో పండదు, ప్రపంచములో ఏదేశముగాని యితరదేశముల సరకులపై మనకములను విడిచిపెట్టకూడదనియు అప్పిచ్చిన దేశము లన్నియు తమ బాకీలను వస్తువుల రూపముగాని సేవల రూపముగాని గ్రహించవలెననియు అట్లుగానిచో ప్రపంచమందంతటను దేశదేశములమధ్య వ్యాపారము చక్కగా సాగదనియు వ్యాపారము సాగనిచో నౌకపరిశ్రమ నశించుననియు సభవారు జెప్పిరి ఈ నిర్ణయమును సభవారు వివిధ ప్రభుత్వములవారికి నివేదించెదరట

గాంధిగారు ఉపవసించుట

న్యూ ఢిల్లీ డిసెంబరు

గాంధిగారు నిన్న ఆదివారముదయమున ఉపవాసము మొదలుపెట్టినారు హరిజను కై జైలు గురించి చూపిన ప్రవర్తనకై అధికారులకును మహాత్మునకును వివాదము కల్గినందున ఈ ఉపవాస మేర్పడెను ఆదివారము ఉదయము ఉపవాసము చాలించినారు ఆ దయము మొదలుకొని గాంధిగారు ౬ పౌండ్ల బరువును గోల్పోయినారు

మహాత్ముడు అస్పృశ్యతా ప్రచారక ... జైళ్ల యిన్స్పెక్టరు జనరలు నందిరి యిచ్చిన సందేశములో తనన్నిహితులగు సర్దారు ... వచ్చెను ఒకవిషయము న్యాయమైనదగుటను ఉపవాసమునకు తగినదనియు తెలిసినకు ... పెద్దదా ప్రభుత్వమువారి ... భేదవిచారమే గాని కక్కుర లేదండి

(అ ప్రె)

ఇండియాపరిపాలన పద్ధతి వ్యాఖ్యానము

కేంబ్రిడ్జి యూనియను సొసైటీయందు వాదము

లండను నవంబరు ౨౯

కేంబ్రిడ్జి యూనియను సొసైటీవారు ఇండియాపరిపాలనలో అనుసరింపబడుచున్న సామ్రాజ్యపద్ధతి గురించి వాదము సలిపిరి యూనివర్సిటీ మెంబర్లు నానాజాతులవారు హాలులో క్రిక్కిరిసి యుండిరి భారతీయులు స్త్రీ పురుషులు గ్యాలరీలు పట్టక యుండిరి ఈసభవారు సామ్రాజ్యపు యిండియా పాలన పద్ధతిని నిరసించుచున్నారను తీర్మానము ప్రతిపాదితమై ౨౫౪ ఓట్లతో గెలిచెను ౧౪౭ మంది ప్రతికూలురుగ నుండిరి

తీర్మానమును ప్రతిపాదింపవలసిన జిన్నాగారు రావనందున అన్యత్వులగు శాంతిభావనుగారు ప్రతిపాదింపవలసివచ్చెను ఇండియాలో ప్రజల యారోగ్యము ఉపేక్షింపబడుచున్నదనియు పన్నులు విపరీతభారముగ నున్నవనియు యంత్రశాలలలో పనివారి పరిస్థితులు చక్కగా లేవనియు సంఖ్యలతో నిరూపించి, శాంతిభావనుగారు, ఆర్డినెన్సులను వ్యాఖ్యానము చెసిరి

కోట్మనుగారు భావనుగారి వాదమును ఖండించిరి వాస్తవమునను విరుద్ధమనిరి ౧౯౨౦-౨౧ లో జరుగుచుండిన టి సంఘటనలలో ఆర్డినెన్సు మూలకున పాలించుట ఇండియా ప్రభుత్వమునకు తప్పుగాదనిరి

ఇండియా లీగు కార్యదర్శియైన వి కే కృష్ణమెనాను గారు ఇప్పటి రౌండుటేబిలు సభలో సంధైన సభ్యులు లేరనిరి.

పార్లమెంటు సభ్యుడగు మోల్సనుగారు గవర్నమెంటువారి పద్ధతిని సమర్థించిరి

ప్రొఫెసరు హెరాల్డు లాస్కీగారు తమ యుపన్యాసముతో వాదమును ముగించిరి.

"ప్రాచీ మహమ్మదీయులకు తమవిషయములు ముఖ్యములు, భారతీ స్వరాజ్యము ప్రధానోద్దేశ్యము గలయువకి మహమ్మదీయుల యభిప్రాయమును ప్రాచీనమహమ్మదీయులు దెబ్బగలరా ఇంగ్లీషు ప్రభుత్వమువారు ఇండియా యొడల జోదాన్యమును జూపుటకు వచ్చిన యవకాశముల నన్నిటిని జారవిడుచుకొనినారు అనిలాస్కీగారనిరి."

వాదము ౧౧-౩౦ గం, సేపు జరిగెను అందరును శ్రద్ధతో వినిరి

(రూటరు)